

అమ్మవారికి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడిన భక్తులు

## ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట, అక్టోబర్ 29 : పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గాభవానీ మాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి ఏడుపాయల చేరుకున్న భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి దుర్గామాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, తలనీలాలు, బోనాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఈవో శ్రీనివాస్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్ కుమార్, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి, తోట నర్సింహులు, వరుణాచారి, శ్రీకాంత్, సంతోష్, యాదగిరి, రాజు తదితరులు ఏర్పాటు చేశారు. వేద పండితులు శంకర్ శర్మ, పార్థివశర్మ, మురళీధర్ తదితరులు పూజలు నిర్వహించగా, పాపన్నపేట ఎస్సై మహిపాల్‌రెడ్డి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## కారెక్కిన గజగట్లపల్లి ఉపసర్పంచ్



యాదగిరికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, అక్టోబర్ 29 : చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి ఉపసర్పంచ్ బండారి యాదగిరి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బీఆర్‌ఎస్‌లో చేరానన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షురాలు మాధవీ రాజు, సర్పంచ్ మీనారవీందర్, గజగట్లపల్లి ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, బీఆర్‌ఎస్వీ నాయకుడు ఐరెని సురేశ్‌గౌడ్ తదిరతురులు పాల్గొన్నారు.

## ఐదేండ్లలో చేసింది చెప్పాలి

- మంత్రిని విమర్శించే స్థాయి జగ్గారెడ్డికి లేదు
- టీఎస్‌ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్



సంగారెడ్డి, అక్టోబర్ 29 : జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి సంగారెడ్డి ప్రజలకు ఐదేండ్లలో ఏమి చేశారో చెప్పాలని, ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావును విమర్శించేస్థాయి జగ్గారెడ్డికి లేదని టీఎస్‌ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ అధినేత మల్లికార్జున్‌ఖర్గే మెప్పు పొందడానికి జగ్గారెడ్డి మంత్రిపై అర్థరహిత వాఖ్యలు చేయడం సరికాదన్నారు. సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు నియోజకవర్గానికి వచ్చింది, ఒక్క రూపాయి అయినా అభివృద్ధికి ఖర్చు చేశారా? అని ప్రశ్నించారు. తమరు తెచ్చిన నిధులపై రామమందిర్ వద్ద చర్చకు రావాలని ఎమ్మెల్యే జగ్గారెడ్డికి సవాల్ విసిరారు.

# కాంగ్రెస్‌తో కష్టాలే..

- 3 గంటల కరెంట్ అంటున్న కాంగ్రెస్ కావాలా?
- 24 గంటలు ఇచ్చే సీఎం కేసీఆర్ కావాలా?
- అభివృద్ధిని చూపిన బీఆర్‌ఎస్‌కు ఓటేయాలి
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- నార్సింగి మండలం ఎన్నికల ప్రచారం

చేగుంట, అక్టోబర్ 29 : కాంగ్రెస్ ఇస్తున్న గ్యారంటీ హామీలను నమ్మితే ప్రజలకు కష్టాలు తప్పవని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హెచ్చరించారు. మూడు గంటల కరెంట్ ఇస్తే చాలు అంటున్న కాంగ్రెస్ వాళ్లు కావాలా? రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్ ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వం కావాలా? ప్రజలు ఆలోచన చేయాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సూచించారు. నార్సింగి మండలంలోని జెప్తిశివునూర్, ఎస్సీ కాలనీ కాశ్యతండా, సరోజిని నగర్, సంకాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు, మహిళలు మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలతోపాటు డప్పుచప్పుళ్లతో యాదవ సంఘం నాయకులు గొర్రెపిల్ల ఇచ్చి స్వాగతం పలికారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ నియోజకవర్గం బీఆర్‌ఎస్‌కు కంచుకోట అని, ఇక్కడి ప్రజలు ఆత్మాభిమానం కలవారన్నారు. మైనంపల్లి హనుమంతురావు 13 ఏండ్లుగా మెదక్‌కు రాలేదని, కొడుకును ఎమ్మెల్యేగా చేయాలనే స్వార్థంతో మళ్లీ వచ్చారని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న మెదక్‌లో కొట్లాట పెట్టే ప్రయత్నం మైనంపల్లి చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నది తెలంగాణలోనే అన్నా రు. జెప్తిశివునూర్ గ్రామానికి మీ ఆడబిడ్డగా పద్మాదేవేందర్‌రెడ్డి మీముందుకు వచ్చానని.. మరోసారి దీవించి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నేత కంటరెడ్డి తిరుపతిరెడ్డి, నార్సింగి ఎంపీపీ సబీతారవీందర్, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాతశంకర్, బీఆర్‌ఎస్ చేగుంట మండలాధ్యక్షుడు మైలారం బాబు, చిన్నశంకరంపేట మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, సర్పంచ్‌లు షేక్‌షరీఫ్, సుజాతాశ్రీనివాస్, చత్రీయనాయక్, చెప్యాల మల్లేశం, అంజయ్య, ఎంపీటీసీలు స్వామి, లింగారెడ్డి, మల్లేశంగౌడ్, కుమార్‌గౌడ్, కాసులపూర్ గణేశ్, రాజశేఖర్, తాటికొండ సిద్ధు, నర్సింగరావు, సుదీప్ గౌడ్, బాలమల్లయ్య, పరశురాములు, మాజీ సర్పంచ్ అంజయ్య, యాదవ సంఘం నేతలు కోమగల్ల అంజయ్య, పాపయ్య, స్వామి, గంగయ్య, మహేందర్, భిక్షపతి, నరహరి, గణేశ్, పోచయ్య, చంద్రం, హుస్సేన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని హత్తుకుంటున్న వృద్ధురాలు



జెప్తిశివునూర్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు




నార్సింగి మండలం సరోజినగర్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మహిళలు

### ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై

# ‘సీ-విజిల్’లో ఫిర్యాదు చేయాలి

- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా
- ఓటర్లను ప్రలోభపెడితే కేసులు



మెదక్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : సీ-విజిల్ యాప్ ద్వారా ప్రతి పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలను సీ- విజిల్ యాప్‌తో తీసి పంపాలని సూచించారు. సీ-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. లైవ్ ఫొటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్‌లోడ్ చేసే సమయంలో జీపీఎస్‌ను ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమెటిక్‌గా లోకేషన్ నమోదవుతుందన్నారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్ చేసినా, అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతుల వివరాలు, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫొటోలు, వీడియోలు సీ-విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. పౌరులు సీ-విజిల్‌ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలు, ఉల్లంఘనలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. 24 గంటలు కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం సీ-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేస్తున్నారని, ఫిర్యాదు చేసినవారి పేర్లు, సెల్ నెంబర్లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. సీ-విజిల్ యాప్‌ను ఫోన్లలో ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని పరిసరాల్లో జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్‌లోడ్ చేయాలని కోరారు. అధికారులు వెంటనే పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకుంటారని జిల్లా ఎన్నికల అధికారి రాజర్షిషా తెలిపారు.

**ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి**

మెదక్ అర్బన్, అక్టోబర్ 29 : ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు పోలీంగ్ సిబ్బందిని కేటాయించామని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ఈ నెల 30,31 తేదీల్లో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సిబ్బందికి పీవో 955, ఏపీవో 955, ఓపీవో 1842మంది సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819. NT-320424-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


### జగ్గారెడ్డి రోడ్‌షోకు

# అభివృద్ధి స్వాగతం





సంగారెడ్డిలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన జిల్లా దవాఖాన వద్ద జగ్గారెడ్డి రోడ్‌షో

సంగారెడ్డి పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రోడ్డు షో నిర్వహించగా.. ఆయనకు అడుగడుగునా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు స్వాగతం పలికిన దృశ్యాలు తారసపడ్డాయి. రోడ్‌షో నిర్వహించిన ప్రదేశంలో ఉన్న జిల్లాకేంద్ర ప్రభుత్వ దవాఖాన ఏర్పాటు చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వం కావడం విశేషం. అంతేకాకుండా అక్కడ కనిపిస్తున్న సీసీ రోడ్డును వేసింది సైతం బీఆర్‌ఎస్ సర్కారే. పరిసరాల్లో కనిపిస్తున్న పచ్చదనం అంతా హరితహారంలో ప్రభుత్వం కృషితో సాధ్యమైంది. జిల్లాకేంద్ర దవాఖాన పరిసరాలు, సెంట్రల్ లైటింగ్, రోడ్డును స్వరాష్ట్రం వచ్చాక బీఆర్‌ఎస్ సర్కారే అభివృద్ధి చేసింది. ఇవన్నీ చూస్తుంటే జగ్గారెడ్డి రోడ్‌షోలో జనం కంటే బీఆర్‌ఎస్ సర్కారులో జరిగిన అభివృద్ధే ప్రస్ఫుటంగా కనిపించడం విశేషం. - సంగారెడ్డి, అక్టోబర్ 29


మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663

సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658

పటాన్‌చెరు : 80966 77657